క్లుప్తంగా

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



భగవద్గీత ప్రతులను పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

పాయకరావుపేట : సత్యవరం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించి, భగవద్గీత ప్రతులను పంపిణీ చేసున్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు జన్మదినం సందర్భంగా రాజమండ్రికి చెందిన త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కమిటీ భగవద్గీత ప్రతులను పంపిణీ చేసినట్టు కమిటీ ఉపాధ్యక్షులు శాంతరాజు తెలిపారు.

దివ్యాంగులకు ఉచిత శిక్షణ

మాకవరపాలెం: దివ్యాంగులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సు శిక్షణ ఇస్తామని మ్యుచువల్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సతీష్ సోమవారం తెలిపారు. ఈ నెల 15 నుంచి మే 15వ తేదీ వరకు దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తెలుగు, ఇంగ్లిష్ టైపింగ్, ఎమ్మెస్ ఆఫీస్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. దరఖాస్తులను ఆధార్, సదరం ధ్రువీకరణ పత్రంతోపాటు నాలుగు ఫొటోలతో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 9951938520 సంప్రదించాలన్నారు.985436.

నవోదయ ఫలితాల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

పాయకరావుపేట : జనవరి 20న జవహర్ నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్షలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో 5వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు అన్నంరెడ్డి జయంత్, కాకర పూజిత, కౌనా భారతి చక్కని ప్రతిభ కనబరిచి 6 వ తరగతి ప్రవేశానికి ఎంపికై నట్లు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కె నరసింహారావు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు అభినందించారు.

40 మద్యం సీసాలు పట్టివేత



పట్టుబడిన మద్యం సీసాలు

కోటవురట్ల : ఓ ఇంటిపై దాడి చేసి అక్రమంగా నిలువ చేసిన మద్యం సీసాలను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ రమణయ్య తెలిపిన వివరాలివి. విశ్వసనీయ సమాచారంతో పి.గొట్టివాడ గ్రామంలో అప్పికొండ అప్పలనాయుడు ఇంటిపై పోలీసులు సోమవారం దాడిచేయగా 40 మద్యం సీసాలు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినా, నిల్వ చేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

22 మద్యం బాటిళ్లు స్వాధీనం

అనకాపల్లి: పట్టణంలోని రింగురోడ్డు జంక్షన్‌లో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుంచి 22 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ శంకర్‌రావు సోమవారం తెలిపారు. ఈ మేరకు వాహనదారులు కె.రమేష్, శ్రీధర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

భారత స్వాభిమాన్ ట్రస్టు అధ్యక్షుడిగా భీశెట్టి

అనకాపల్లి: భారత స్వాభిమాన్ ట్రస్టు జిల్లా అధ్యక్షుడిగా భీశెట్టి దొరమ్మనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా విల్లూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి.మంగయ్య, కోశాధికారిగా కొణతాల శివాజీ, గౌరవాధ్యక్షుడిగా బీఎస్ఎంకే జోగినాయుడు, సలహాదారులుగా పెంటకోట సుబ్రహ్మణ్యం, సభ్యులుగా కేవీవీ సత్యనారాయణ, బి.శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దొరమ్మనాయుడు మాట్లాడుతూ కమిటీ రెండేళ్లపాటు మనుగడలో ఉంటుందన్నారు. ఈ నెల 7 నుంచి నెల రోజులు పాటు వివిధ అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నటుల వెల్లడించారు,

వలంటీరు రాలేదేంటి బాబూ...

- పింఛను డబ్బులు ఇంకా ఇవ్వలేదేంటి?
- వృద్ధుల ఎదురుచూపులు

ఒకటో తారీఖు వచ్చేసింది ఇంకా వలంటీరు బాబు రానేదేంటి?..ఆ బాబుకి ఒంట్లో బాగోనేదేమో.. మరి ఎవరు తెస్తారో.. ఎలాగా ఏ బాబు పట్టించుకుంటారు..ఓ అవ్వ ఆందోళన ఇది. ప్రతి నెలా తంచన్‌గా కోడి కూయక ముందే ఇంటికి వచ్చి నవ్వుతూ పలకరించి పింఛన్ అందించే వలంటీర్లను ఎన్నికల కోడ్ కారణంతో విధుల నుంచి తప్పించడంపై వృద్ధులు ఆవేదన చెందుతున్నారు.



కోటవురట్ల : ప్రతిపక్ష నేత చంద్రబాబు పన్నిన కుతంత్రంతో తమ పింఛను డబ్బులు సకాలంలో అందలేదని తెలియని అవ్వాతాతలు ఎందరో పింఛను డబ్బులు అందక ఆందోళన చెందుతున్నారు. ఇల్లు కదలలేని స్థితిలో ఉన్న వారు ఇంట్లోనే మదన పడుతుంటే, కాస్త ఓపిక ఉన్నోళ్లు ఆశగా సచివాలయానికి వెళ్లి ఏమైందో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మండు టెండలో సైతం పింఛను డబ్బుల కోసం ఆశగా సచివాలయానికి నడుచుకుని వెళుతున్నారు. అయితే వైఎస్సార్‌సీపీ నాయకులు కొందరు పింఛను డబ్బులు గురించి ఆందోళన చెందొద్దని, తొందరలోనే పింఛను డబ్బులు అందుతాయని వివరిస్తున్నారు. మండలంలో 10,136 మంది పింఛనుదారులు ఉండగా వారందరికీ ప్రతి నెలా రూ.3,04,08,000 పింఛను నగదు క్రమం తప్పకుండా వలంటీర్ల ద్వారా అందేది. ఐదేళ్లలో రూ.98 కోట్లు పంపిణీ చేశారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలు ఉండగా 19 సచివాలయాల పరిధిలో 327 మంది వలంటీర్లు సేవా దృక్పథంతో పింఛను డబ్బులు అందించేవారు. ఒకటో తేదీ తెల్లవారు జాము 5 గంటల నుంచే వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛను డబ్బులు అందజేసేవారు. అనారోగ్యంతో బాధపడుతూ విశాఖ, రాజమండ్రి, కాకినాడ వంటి పట్టణాలలో చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు కూడా వలంటీర్లు తమ సొంత డబ్బు ఖర్చుపెట్టి దూరాభారం ఆలోచించకుండా డబ్బులు అందజేసేవారు. రాజకీయ దురుద్దేశంతో ప్రతిపక్షం చేసిన కుట్రలకు అవ్వాతాతలు, వికలాంగులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. అయితే ఓ రెండు నెలలు ఈ ఇబ్బందులను ఓర్చుకోండి. మళ్లీ మీ అందరి సహకారంతో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డే వస్తారు. అపుడు ఎప్పటిలాగే మీ ఇంటికే పింఛను డబ్బులు వస్తాయని వైఎస్సార్‌సీపీ నాయకులు వివరిస్తున్నారు.

వలంటీర్ల వల్లే ఠంచనుగా పింఛను

బాబూ మునుపెన్నడూ చూడలేదు.. ఇంటివద్దకే వలంటీర్ వచ్చి సేవలందించడం. నా పేరు ఆడారి రాముడమ్మ, నా భర్త చనిపోయాడు. నాకు ముగ్గురు కుమారులు, ఎవరి బతుకు వారు బతుకుతున్నారు. నాకు మా వలంటీర్ ద్వారా పింఛన్ అందుతుంది. ప్రతి నెలా ఠంచన్‌గా ఇంటికి వలంటీర్ వచ్చి పింఛన్ అందజేస్తున్నారు. కోడి కూయక ముందే ఇంటికి వచ్చి నవ్వుతో పలకరించి పింఛన్ అందించే వలంటీర్లపై చంద్రబాబు కుతంత్రాలు చేయడం సబబుకాదు. వయస్సు మళ్లుతున్న తరుణంలో సచివాలయాలకు వెళ్లి పింఛన్‌లు తీసుకునేలా చెబుతున్నారు. ఒకవైపు ఎండలు పెరిగిపోతున్నాయి. గంటల కొలదీ వేచి ఉండి పింఛన్ తీసుకోవడమంటే కష్టతరంగా ఉంటుంది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుణ్యమా అంటూ ఎటువంటి చింత లేకుండా ప్రతి నెలా వచ్చే పింఛన్ ద్వారా హాయిగా జీవిస్తున్నాం. వలంటీర్‌లు వచ్చాకే మాలాంటి వారికి ప్రభుత్వ పరంగా సకాలంలో సేవలందుతున్నాయి. కరోనా కష్టకాలంలో సైతం వలంటీర్‌లు ఇంటికి వచ్చి మంచి సేవలందించారు. అలాంటి వలంటీర్లను తప్పించడం సరికాదు.



–ఆడారి రాముడమ్మ, తిమ్మరాజుపేట(మునగపాక)

మళ్లీ తిప్పలు తప్పవా



ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారకముందే గ్రామ వలంటీరు ఇంటికి తెచ్చి పింఛను అందించేవారు. ఎంతో సంతోషంగా వుండేది. కానీ ఈ నెల ఫించను ఇవ్వకుండా వలంటీర్‌లను ఆపేశారు. పంచాయతీ ఆఫీస్‌కు వెళ్లి తీసుకోవాలి అంటున్నారు. అక్కడకు నడిచి వెళ్ళడం నాకు ఎంతో ఇబ్బందికరం. నాకు యథా ప్రకారం వలంటీరు ద్వారా ఇంటి దగ్గర ఇస్తేనే బాగుంటుంది. లేకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుంది.

– నాగం శ్రీదేవి, పాయకరావుపేట

అవ్వాతాతలను ఇబ్బంది పెట్టడమే చంద్రబాబు ధ్యేయం



ఎస్.రాయవరంలో విలేకర్లతో మాట్లాడుతున్న కంబాల జోగులు

- ఎన్నికల సంఘం, కోర్టుల ద్వారా సంక్షేమానికి ఆటంకం
- ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ధ్వజం

ఎస్‌రాయవరం : అవ్వాతాతలను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవడమే టీడీపీ అధినేత చంద్రబాబు ధ్యేయమని పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ఆరోపించారు. సోమవారం ఆయన ఎస్ రాయవరంలో విలేకర్లతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అవ్వాతాతలకు ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్లపై కక్ష పెంచుకున్నాడన్నారు. ఎన్నికల సంఘానికి తన బినామీ అయిన నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఫిర్యాదు చేయించి పింఛన్లు ఇంటికి తెచ్చి ఇవ్వకుండా అడ్డుకున్నాడన్నారు. అవ్వాతాతల ఉసురు పోసుకుంటున్నాడని మండిపడ్డారు. మండు టెండలో ఇళ్లకే పరిమితమైన వృద్ధులు చంద్రబాబు నాయుడు చేసిన నిర్వాకం వల్ల పంచాయతీ కార్యాలయాల చుట్టూ పింఛన్ కోసం తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గతంలో కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటే కోర్టును ఆశ్రయించి అడ్డుకోవాలని చూసాడని, అలాగే పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను కూడా అడ్డుకోవాలని, రాజధాని ప్రాంత రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కూడా కోర్టుల ద్వారా అడ్డుకోవాలని ప్రయత్నించాడన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు దక్కకూడదన్నదే చంద్రబాబు ధ్యేయమన్నారు. జగనన్న అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేద వాడికి నేరుగా అందుతోందన్నారు. దీన్ని జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు ఫిర్యాదులు చేసి అడ్డుకుంటున్నారన్నారు. గతంలో పింఛన్లు పంపిణీ జన్మభూమి కమిటీలు చేసేవని, మంజూరయిన పింఛను తొలి మాసం నైవేద్యం కింద జన్మభూమి కమిటీలకు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. నేరుగా వలంటీరు ఇంటికి తెచ్చి ఇస్తున్నాడన్నారు. ప్రజల్లో జగనన్న ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ తట్టుకోలేక కోర్టులను రాజ్యాంగ వ్యవస్థలను మేనేజ్ చేసి పబ్బం గడుపుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. అధికారంలోకి రాకముందే ఇటువంటి ఇబ్బందులు పెడుతున్నాడని, సీఎం అయితే పేద ప్రజలను బతకనివ్వడని, ప్రజలు గమనించాలన్నారు. కేవలం చంద్రబాబు నిర్వాకం వల్లే పింఛన్లు అవ్వాతాతలకు నేరగా ఇవ్వలేకపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు కూటమి అధికారంలోకి వస్తే జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలన్నీ రద్దు చేస్తాడన్నారు. ప్రజలంతా ఈ విషయం గమనించి, ముందుగానే జాగ్రత్త పడాలన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పి జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ లోవలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందు, జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీటీసీ బొలిశెట్టి శారదాకుమారి, సీనియర్ నాయకులు కొణతాల శ్రీను, శ్రీపతిరాజు, మాతా గురునాథరావు, కర్రి సత్యనారాయణ, రామురాజు, జగదీష్, బోయిన లక్ష్మి, అమ్మాజీ పాల్గొన్నారు.

కళను బతికించడమే లక్ష్యం కావాలి

మునగపాక : కళను బతికించడమే లక్ష్యంగా కళాకారులు కృషి చేయాలని పలు సాంఘిక నాటకాల రచయిత, నటుడు నివాస్ వాల్మీకి కోరారు. మునగపాకలో ఆదివారం రాత్రి సాంఘిక నాటక రచయితలు, నటులు, దర్శకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించుకుపోతున్న నాటకాలు, నాటికలను బతికించుకోవాల్సిన అవసరం కళాకారులపై ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని మట్టిలో మాణిక్యాల ను వెలికి తీసేందుకు అలాగే నూతన రచయితలు, దర్శకులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. యువతరం తయారు చేసిన రచనల ను ప్రచురితం అయ్యేలా చూస్తామన్నారు. కళాకారులకోసం వివిధ రచయితల నాటకాల పుస్తకా లను అందుబాటులోకి తెచ్చేందుకు ఎక్కడికక్కడ బుక్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. సాంఘిక నాటకాలు వేసేటపుడు గ్రామాల్లో పడుతున్న కష్టాలు , కళారంగంలో హీరోయిన్ల కొరత వంటి సమస్యలపై చర్చించామన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి వేదిక తయారు చేసుకొనేందుకు మనమంతా పాటుపడదామన్నారు. రచయిత, నటుడు దాడి జగన్నాథరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యువ రచయిత విల్లూరి జగ్గప్పారావు, ప్రముఖ దర్శకులు కొప్పిశెట్టి సత్య శ్రీనివాసరావు,నటులు ముత్తా గోవిందరావు, నాగం వాసు, గొల్లవిల్లి చందు, బలిరెడ్డి శంకర్, సంతోష్‌కుమార్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



మునగపాకలో ఆత్మీయ సమావేశమైన కళాకారులు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రాంబిల్లి : మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మంచి మెజారిటీతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) కోరారు. రాంబిల్లిలో ఆయన స్వగృహంలో సోమవారం ఆయన దిమిలి, కట్టుబోలు, మామిడివాడ, పెదకలవలపల్లి, రాజుకోడూరు, వాడనర్సాపురం , లాలంకోడూరు సచివాలయాల పరిధిలో గల వైఎస్సార్‌సీపీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల్లో విజయం కోసం శక్తివంచన లేకుండా చేయాలన్నారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి మరోసారి జగనన్నను ఆశీర్వదించమని కోరాలన్నారు. ఆయా గ్రామాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ పాల్గొన్నారు.

ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

మునగపాక : ఈ ఏడాది నూతన సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి చుండ్ర మాలకొండయ్య కోరారు. మునగపాక లోని సంతబయిల రామాలయంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ కాల గణన ప్రకారం ఉగాది నుంచి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దేవాలయాలు, అలాగే ఇళ్ల ముందు మామిడి తోరణాలు, ముగ్గులతో స్వాగతం పలకాలన్నా రు. హిందూ సంప్రదాయ పరిరక్షణకు పాటుపడాలన్నారు. సమావేశంలో యలమంచిలి ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, ఫౌండేషన్ ప్రతినిధులు కొల్లి అప్పారావు, బీవీ రమణ, ఆడారి లక్ష్మణరావు, గిన్నె వీరమహేశ్వరరావు, తేలు నూకరాజు పాల్గొన్నారు.

పాయకరావుపేట : నూతన తెలుగు సంవత్సరం ప్రారంభరోజైన ఉగాదిని అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని అందుకోసం గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా చేయాలని సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా సంయోజక్ అరవిందరాజు అన్నారు. మండలంలో గల మంగవరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినం, హిందూ మత వ్యాప్తి, అభివృద్ధి ప్రచారంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యులు నీలాపు వెంకటరెడ్డి, కోనే పుత్రరావు, కట్టా వీరబాబు, మేడిశెట్టి దివాణం పాల్గొన్నారు.



మంగవరంలో సమావేశంలో మాట్లాడుతున్న సంయోజక్ అరవిందరాజు

ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే కంబాల జోగులు పరామర్శ

ఎస్.రాయవరం : ప్రమాదంలో గాయపడిన మనోధైర్యంతో ఉండాలని పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఉప్పరాపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన నానేపల్లి బాబూరావుని పరామర్శించారు. చికిత్స చేయించుకుని త్వరగా కోలుకోవాలని చెప్పి అవసరమయిన సహాయం చేస్తామన్నారు. పార్టీలో చురుగ్గా పాల్గొనే కార్యకర్త బాబూరావుకి అండగా ఉండాలని స్థానిక సర్పంచ్‌కి సూచించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపి నాయకులు గరగా శ్రీను, నానేపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.



బైకు ప్రమాదంలో గాయపడిన బాబురావుని పరామర్శిస్తున్న కంబాల జోగులు

ఫ్యాను జోరు.. ప్రచార హోరు

- సంక్షేమాన్ని అడ్డుకుంటున్న చంద్రబాబుకు గుణపాఠం తప్పదు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు
- పలు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం



సర్వసిద్ధిలో ఎన్నికల ప్రచారంలో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



సర్వసిద్ధిలో కంబాల జోగులుకు పింఛన్ అందలేదని చెబుతున్న వృద్ధురాలు

ఎస్.రాయవరం : అవ్వా తాతలకు పింఛను ఆపిన ఘనుడు చంద్రబాబుకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని, ఎన్నికల వేళ తమలాంటి వృద్ధులను ఇబ్బందులు పెడతారా? అని పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు వద్ద పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో సర్వసిద్ధి, ఉప్పరాపల్లి, వాకపాడు, వెంకటాపురం, కర్రివానిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే కంబాల జోగులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యేకు పలువురు వృద్ధులు 'బాబూ ఈ రోజు ఒకటో తారికి మాకు పించన్ నగదు రాలేదు, ఎవరు ఇస్తారో, ఎలా ఇస్తారో తెలియదు మాలాంటోళ్లనా ఇబ్బందులు పెడతారు చంద్రబాబు, మా వయస్సుతో పోటీపడుతూ ఉన్న చంద్రబాబుకి మా కదలిక కష్టాలు తెలియవా...? మా బాదలను గుర్తించిన జగన్ బాబు మరళా సీఎం అవుతారు, మా రెండు ఓట్లు ఫ్యాను గుర్తికి వేస్తాము' అని చెప్పారు. జగన్ పథకాలు తిన్న ప్రతి ఒక్కరూ విశ్వాసం ఉంటే ఫ్యాను గుర్తుకే ఓటు వేస్తారని పలువురు మహిళలు అన్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా వీధుల్లో పర్యటించిన కంబాల జోగులుకు ప్రజలు సాదర స్వాగతం పలికారు. హారతులు పట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జెడ్పీటీసీ కాకర దేవి, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, జిల్లా పార్టీ కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కురందాసు గణేష్, శానాపతి శ్రీరాములు, కొప్పిశెట్టి సత్యం, కర్రి హేమలత, మైలపలి శ్రీనివాసరావు, గాడి అప్పలనరసింహా, మల్లే లోవరాజు, కర్రి సత్యనారాయణ, ఎంపీటీసీలు శానాపతి రాము, బైపా శ్రీనివాసరావు, బొండా దివాణం, నాగంబోయిన శ్రీనివాసరావు, బొప్పా రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దేపల్లి బొజ్జన్న, జగన్ సేవాదళ్ అధ్యక్షులు కనికళ్ల అమ్మాజి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, చల్లపల్లి సత్యనారాయణ, అచ్చుత్‌రామరాజు, సాకా రామకృష్ణ, బోయిన లక్ష్మి, సత్యం, కోరెడ్డి సుబ్బారావు, చింతలపాటి మణిరాజు, కాసెపు అప్పన్న, కర్రి పెదబ్బాయి పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత భవిత

అనకాపల్లి: విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవరచుకుని, ప్రణాళికాయుతంగా చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.రాములమ్మ అన్నారు. స్థానిక జీవీఎంసీ పెద్ద హైస్కూల్‌లో సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ అనే అంశంపై సోమవారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వికాసాన్ని పెంపొందించుకుని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా ఎదగాలని కోరారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు బల్లా నాగభూషణం, హెచ్ఎం జి..బ్రహ్మాజీ, అసోసియేషన్ సభ్యులు వినకోట నీలేష్‌గుప్తా, పట్నాల కృష్ణ మోహన్, బొడ్డు సోమరాజు, పెదిరెడ్ల సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యాస రచన పోటీల విజేతలకు సర్టిఫికెట్లను అందిస్తున్న రాములమ్మ

వారపు సంతకు కొత్త అమావాస్య కళ



తాళ్లపాలెం సంతలో గొర్రెలు, మేకల విక్రయాలు

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం వారపు సంతకు సోమవారం కొత్త అమావాస్య కళ వచ్చింది. ఎక్కువ సంఖ్యలో గొర్రెలు, మేకలు అమ్మకానికి వచ్చాయి. దీంతో సంత కళకళలాడింది. రానున్న కొత్త అమావాస్య జాతరలో ఎక్కువగా గొర్రెలు, మేకలు వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాతోపాటు కాకినాడ జిల్లా నుంచి పెంపకందారులు, వ్యాపారులు ఎక్కువగా గొర్రెలు, మేకలను అమ్మకానికి తీసుకు వచ్చారు. ఒక్కొక్క గొర్రె, మేక పరిమాణం అనుసరించి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు అమ్మకాలు సాగాయి. జిల్లాలోని వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు, ఉత్సవ నిర్వాహకులు వీటిని ఎక్కువగా కొనుగోలు చేశారు. ఆశించిన ధర రాలేదని కొందరు పెంపకందారులు, వ్యాపారులు గొర్రెలు, మేకలను వ్యాన్లు, ఆటోల్లో వెనక్కి తీసుకుపోయారు.

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌లో దిలీప్ ప్రతిభ

కశింకోట: రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కె.దిలీప్ కాంస్య పతకాన్ని సాధించాడు. ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. 17 ఏళ్లలోపు బాలుర విభాగంలో 72 కిలోల బరువు ఎత్తి కాంస్య పతకాన్ని సాధించినట్లు హెచ్ఎం ఎంఆర్‌వీ అప్పారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం దిలీప్‌ను ఆయనతో పాటు పీడీ వి.ప్రభాకరరావు, విద్యా కమిటీ చైర్మన్ మేరీ సుజాత, ఉపాధ్యాయులు ఆచంట నాగేశ్వరరావు, రవి, రామారావు, కె.అప్పారావు, బి.అప్పారావు, సూర్యారావు, సునీత తదితరులు అభినందించారు.



కాంస్య పతకం పొందిన దిలీప్

టెన్త్ విద్యార్థిని అదృశ్యం

అనకాపల్లి: స్థానిక గాంధీనగరం హైస్కూల్లో 10వ తరగతి పరీక్ష రాసేందుకు వెళ్లిన విద్యార్థిని అదృశ్యం అయినట్లు పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. పట్టణ ఎస్ఐ పీవీ రమణ తెలిపిన వివరాలు. మండలంలో కృష్ణాపురం గ్రామానికి చెందిన టెన్త్ విద్యార్థిని ఈ నెల 30న ఒకేషనల్ పరీక్ష రాసేందుకు గాంధీనగరం హైస్కూల్ పరీక్ష కేంద్రానికి వెళ్లింది. ఇంటి నుంచి పరీక్ష రాసేందుకు వెళ్లిన విద్యార్థిని తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికి చూశారు. అయినా జాడ తెలియకపోవడంతో సోమవారం విద్యార్థిని తల్లి అమ్మాజీ పోలీసులనాశ్రయించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

రోలుగుంట: ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ. 50 వేలు మించి నగదుతో తనిఖీలో పట్టుబడితే సీజ్ చేస్తామని రావికమతం, రోలుగుంట మండలాల ఫ్లయింగు స్క్వాడ్ అధికారి ఎం.నాగమోహన్‌రావు హెచ్చరించారు. సోమవారం ఆయన వడ్డాది–నర్సీపట్నం ఆర్‌అండ్‌బీ రోడ్డులో తన సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీలు చేశారు. ఏ విధమైన అనుమతి లేని రాజకీయ జెండాలు కాని, ప్రచార సామగ్రి గాని తరలిస్తే కేసులు, వాహనాలు సీజ్ తప్పదన్నారు.